తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల   కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
02 ఎప్రిల్ 2025
పేజీలు : 8
Follow :

### ఆస్తిపన్ను వసూళ్లలో..రామగుండం నగర పాలక సంస్థ

# మెరుగైన పనితీరు కనబరిచింది..

**గోదావరిఖని, జనంసాక్షి :**
గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఆస్తిపన్ను వసూళ్ళలో రామగుండం నగర పాలక సంస్థ మెరుగైన పని తీరు కనబరిచింది. గత ఏడాది మార్చి 31 నాటికి 55.58 శాతం వసూలు కాగా ఈ ఏడాది 72.50 శాతం వరకు వసూలు కావడం గమనార్హం. గత ఐదు సంవత్సరాల స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి సగటు 12.09 శాతానికి మించి ఆస్తి పన్ను వసూళ్ల వృద్ధి రేటు సాధించిన మునిసిపాలిటీలకు మంజూరయ్యే 15వ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్ పొందడానికి రామగుండం నగర పాలక సంస్థ అర్హత సంపాదించింది.పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించడం వెనుక స్పెషల్ ఆఫీసర్గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కమీషనర్(ఎఫ్ఎసి) గా భాధ్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఘననీయమైన కృషి ఉంది. నగర పాలక సంస్థ నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే ఆస్తిపన్ను వసూళ్లు అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి లో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన మొండి బకాయలను ముందుగా గుర్తించారు. బకాయదారులకు నోటీసులు జారీ చేయడం ,ఫోన్ ద్వారా సంక్షిప్త సందేశాలు తరచుగా పంపించడం తో స్పందన మొదలైంది. ప్రభుత్వం నుండి గ్రూప్ 4 నియామకాలు పూర్తయి కొంతమంది వార్డు అధికారులుగా కొత్తగా విధుల్లో చేరడం, రెవెన్యూ శాఖ నుండి వచ్చిన సిబ్బంది అందుబాటులో ఉండడంతో కమీషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ రెండు నెలల క్రితం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు.



అంతకుముందు నగరంలోని అస్సెస్మెంట్లన్నీ 22 రెవెన్యూ బ్లాకులలో భాగమై ఉండేవి. ఒక్కొక్క బ్లాకుకు ఒక బిల్ కలెక్టర్ వసూలు చేస్తుండే వాడు. అదనపు కలెక్టర్ ఆదేశాలతో అస్సెస్మెంట్ లన్నీ ఎలక్షన్ డివిజన్ ల ప్రాతిపదికన అంటే 50 డివిజన్లకు విభజించారు.అందుబాటులో ఉన్న సిబ్బందికి తోడు కొత్తగా నియామక మైన వారికి విధులను కేటాయిస్తూ ఒక్కొక డివిజన్ కు ఒక్కొక్కరు చొప్పున 50 మందిని వార్డు అధికారులుగా నియమించారు. వారికి సహాయకులుగా కార్యాలయంలో అదనంగా ఉన్న సిబ్బందిని నియమించారు. ఉదయం 8 గంటల నుండే పన్ను వసూళ్ల పురోగతిని ఆన్ లైన్ మాధ్యమం ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కమీషనర్ సూచనలు చేస్తుండడం, వారాంతపు సమీక్షా సమావేశాలు తరచుగా నిర్వహించడం మూలంగా సత్ఫాలితాలు వచ్చాయి. పారిశుధ్య వాహనాల ద్వారా వాడ వాడలా మైకులతో ప్రచారం చేయడం, ఫ్లెక్సీలు ముద్రించి ముఖ్య కూడళ్లలో ప్రదర్శించడం ఉపకరించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా 90 శాతం వడ్డీ మినహాయింపు ప్రకటిస్తూ ఆఖరి వారంలో ఉత్తర్వులు జారీ చేయడం మరింత కలిసి వచ్చింది.ఎక్కువ మంది ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఉగాది, రంజాన్ పండుగల సెలవు దినాల్లోనూ పన్ను వసూలు సిబ్బంది పని చేసేలా కమీషనర్ చర్యలు తీసుకున్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతుండటం, అన్ని మునిసిపల్ సేవలు మెరుగ్గా అందించడానికి చేపట్టిన చర్యలు ప్రజలు పన్నులు చెల్లించడానికి దోహదపడ్డాయి. తద్వారా ఈ దఫా పన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ విజయవంతమైంది.

# లక్ష్య సాధనకు కృషి చేసిన ఓసిపి3 ఉద్యోగులను అభినందించిన జీఎం






**యైటీంక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసిన కొత్త ఆర్థిక సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాలు, గడచిన ఆర్థిక సంవత్సరం సాధించిన విజయాలు, ఇందుకు కృషి చేసిన ఉద్యోగులను, అధికారుల ను జీఎం బండి వెంకటయ్య అభినందించారు. ఓసిపి-3 కృషిభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఓసిపి-3 ప్రాజెక్టు 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంలో కృషి చేసిన ఉద్యోగులకు అభినందనలు తెలిపి, అత్యదిక ట్రిప్పులు సాధించిన డంపర్ ఆపరేటర్లను, షవల్ ఆపరేటర్లను ప్రత్యేకంగా అభినందించారు.

అలాగే రికార్డ్ స్థాయిలో 1,21,365 క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డన్ మరియు 51,111 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం ఉద్యోగులను, అధికారులను అభినందించారు. అలాగే ఇటీవల ఆశ్వస్వత గురైన సంక్షేమాధికారికి సిపిఆర్ చేసి కాపాడిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ముందుగా ఉద్యోగులకు ఉగాది, రంజన్, శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో అన్నీ సెక్షన్స్ ఉద్యోగుల కృషి ఎంతో ఉందని వారిని పేరు పేరున అభినందిస్తున్నానని, రాబోయే 2025-26 వార్షిక సంవత్సరం లక్ష్యాలు సాధించడానికి ఉద్యోగులు కలిసి కట్టుగా ఓసిపి- 3 కి కేటాయించిన లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. భారీ యంత్రాల వద్ద పని చేసేటప్పుడు సూచించిన రక్షణ విధానాలను అవలంభిస్తు, రక్షణతో పని చేయాలని, సీనియర్ ఉద్యోగులు ఉన్న ఓసిపి3 లో క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులుగా మెలగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉద్యోగులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (ప) ఎస్.అనిల్ కుమార్, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ విజయ్ కుమార్, ఓసిపి-3 మేనేజర్ భారత్ కుమార్, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్ యునియాన్ నాయకులకు బీ. శంకర్ నాయక్, కొత్త సత్యనారాయణ రెడ్డి, ఇతర నాయకులు, అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలి

### శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు:డిసిపి పి కరుణాకర్

**పెద్దపల్లి (జనంసాక్షి):**
శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ మంగళవారం పెద్దపల్లి సర్కిల్ నందు ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన తో మెదిలి ఉండాలని ఒకవేళ క్రిమినల్ కేసుల నందు జోక్యం చేసుకుంటే, అట్టివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ లు జె లక్ష్మణ్ రావు, బి మల్లేశం, ధర్మారం ఎస్ ఐ ఎస్ లక్ష్మణ్, బసంత్ నగర్ ఎస్ ఐ ఆర్. స్వామిలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఇస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**మంథని, (జనంసాక్షి) :**
సన్న బియ్యం ఇస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. రాష్ట్రంలోని 80 శాతం కు పైగా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రజా ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు,పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి తిరుపతి యాదవ్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ ఉంటుందని.. అలాగే ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు.

# దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల సాధనకు

## - నూతన కమిటిని ప్రకటించిన కొత్తకాపు లక్ష్మారెడ్డి..

గోదావరిఖని, జనంసాక్షి :

అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల సాధనకు బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఇంచార్జీలను ఏబీకేఎంఎస్-బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ ప్రకటించారు.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిత్వ శాఖ సమన్వయ, కో-ఆర్డినేషన్ కమిటీని సింగరేణి విభాగం హైదరాబాద్ నుంచి పులి రాజారెడ్డి ప్రకటించారు. సంస్థాగత ఇంటర్నల్ ఆడిటర్స్ సింగరేణి విభాగం హైదరాబాద్ నుండి మండ రమాకాంత్, జమున కోల్‌కొత్త సురేష్ రాథోడ్,అధికార ప్రతినిధులు (మీడియా ఇంచార్జులు) బీఎంఎస్ అధ్యక్షులు సింగరేణి విభాగం నుంచి యాదగిరి సత్తయ్య, జయంత్ అసోల్, నాగపూర్, అనూప్‌సింగ్, రాంచి, సుదర్శన్ మెహంతి,తాల్చేర్, దీపక్‌సింగ్‌చౌహన్, నాగపూర్, సంజయ్ సింగ్, భట్టువ్, సేఫ్టీ (రక్షణ) కమిటీ సభ్యులుగా నాతాడి



శ్రీధర్‌రెడ్డి, సీనియర్ మైనింగ్ సర్దార్, శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి విభాగం నుండి, ఉమేష్‌కుమార్‌సింగ్, ధన్‌బాద్,సంజయ్‌సింగ్ భట్టువ్, జయంత్ అసోల్, నాగపూర్, సుజిత్ ఝా, నైవేలి, సుస్మితాపాటిల్, భసుంధరా, అంగద్ ఉపాధ్యాయ, రాజభవనం, లీగల్ సెల్ (న్యాయ విభాగం) పులి రాజారెడ్డి, సింగరేణి విభాగం హైదరాబాద్ నుండి, పి.మాధవనాయక్, సింగరేణి విభాగం కొత్తగూడెం నుండి ఆనంద్ ప్రతాప్‌సింహ్, ఉమ్ రెడ్, సుస్మిత పాటిల్, భసుంధరా, దిలీప్‌సత్ పుతె, చంద్రాపూర్,మెడికల్ (ఫార్మసీ) విభాగం పి.మాధవ నాయక్, సింగరేణి, కొత్తగూడెం, రాజ్‌కుమార్‌సింగ్, సింగ్రోలి, అక్షర్ కరే మోర్, సానర్,పెన్షనర్స్ (పదవి విరమణ పొందిన) విభాగం, మండ రమాకాంత్, సింగరేణి హైదరాబాద్, మజ్రుల్ హక్ అన్సారి, బిస్రాంపూర్, అరుణ్ ప్రధాన్, తాల్చేర్, నారాయణరావు శరత్కర్, కన్హన్, రవీంద్రమిశ్రా, దొరి,బొగ్గు గని కార్మికుల సమస్యల సాధన కొరకు, నిరంతరం సమస్యల పరిష్కారం చేయడానికి కార్మికులకు మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగపడుతుంది..

# డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌కు అభినందనలు

గోదావరిఖని, జనంసాక్షి :



గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ ఏసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కు చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు పూల బోకె అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీను, బోగె సతీష్ బాబు, దొంత సాయన్న, సిర్ర మల్లికార్జున్, దాసరి అనిల్, వేముల అశోక్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, ఇజ్జగిరి రాజు, రాజిరెడ్డి, ఏ.వి.ఎస్ ప్రకాశ్ , బి.సమ్మయ్య,అనిత, అటికేటి రాజు, దోరగండ్ల మల్లయ్య, నంది నరేశ్, పెరుమాండ్ల రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలపై జాతీయ కమీషన్‌కు వినతీ..

## గోళ్ల రమేశ్.. బానోత్ కర్ణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**

సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలపై జాతీయ కమీషన్‌కు వినతీ పత్రాన్ని ఢిల్లీలోని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్..జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యాలయాలలో నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్, నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్‌ను కలిసి సింగరేణిలో దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా గత మూడు సంవత్సరాల నుంచి సింగరేణిలో రోస్టర్ రిజిస్టర్లు తనిఖీ చేయకపోవడం గురించి, జీవో నంబర్ 2 ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్‌కు సంబంధించిన'అడిక్వసి'అనే నిబంధన వల్ల జరుగుతున్న నష్టం గురించి, జీవో నెంబర్ 34 ప్రకారం ఉద్యోగం రావాల్సిన వారికి జరుగుతున్న అన్యాయం గురించి, అనేకమంది గిరిజన ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల గురించి చర్చించడం జరిగిందని సూపరిండెంట్ ఇంజనీర్ (ఐడీ), సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు గోళ్ల రమేష్, డీజీఎం (ఫారెస్ట్రీ), సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బానోత్ కర్ణ తెలిపారు. ప్రతి సంవత్సరం సింగరేణి ఏర్పాటు చేసిన కమిటీలు రోస్టర్ రిజిస్టర్‌ల పేరుతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలలో ఆన్ డ్యూటీ మీద తిరిగి తమ సొంత అజెండాను అమలు పరచడం తప్ప యాజమాన్యం నిర్దేశించినట్టుగా సింగరేణిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఖాళీలపై రిపోర్టు సమర్పించకుండా లక్షల రూపాయలను టీఏ,డీఏల రూపంలో దుర్వినియోగం చేస్తూ, దళిత, గిరిజన ఉద్యోగులకు తీరని ద్రోహం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.ఈ విషయాన్ని సభ్యులకు కూలంకషంగా వివరించడం జరిగిందన్నారు.అదేవిధంగా సింగరేణిలో కొంతమంది అధికారులు కూడా విభజించుపాలించు అనే పద్ధతిన ఎస్సీ,




ఎస్టీ అసోసియేషన్‌లో వారికి నచ్చిన గ్రూపును మాత్రమే ప్రోత్సహిస్తూ సింగరేణి సిఎండికి తెలియకుండా దళిత, గిరిజన ఉద్యోగుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న విషయాన్ని ప్రస్తావించడం జరిగిందని తెలిపారు.స్పందించిన ఇద్దరు మెంబర్లు అతిత్వరలో ఢిల్లీలో హియరింగ్ ఏర్పాటు చేసి సింగరేణి యాజమాన్యాన్ని పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు.

# వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఆర్‌జీ-1..

## - ఉద్యోగులు..కార్మికులకు అభినందనలు..

## - విలేకరుల సమావేశంలో జీఎం లలిత్‌కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :**



వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా సాధించింది.జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం బొగ్గు ఉత్పత్తి..ఇతర వివరాలను జీఎం లలిత్‌కుమార్ వివరించారు.సింగరేణి జీడీకే.1 అండ్ 3 గనులకు(ఎస్‌డీఎల్) యంత్రాల ద్వారా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 240000 టన్నులకు గాను 135646 టన్నులతో 57శాతం సాధించింది. జీడీకే.2 అండ్ 2ఏ గనులకు (ఎస్‌డీఎల్) యంత్రాల ద్వారా 280000 టన్నులకు గాను 132998 టన్నులతో 47శాతం ఉత్పత్తి తీసిందన్నారు.జీడీకే.11వ గనిలో ఎల్‌హెచ్‌డీ యంత్రం ద్వారా 180000 టన్నులకు గాను 124801 టన్నులు సాధించి 69శాతంగా నిలిచింది. కంటిన్యూస్ మైనర్-1 యంత్రం ద్వారా 340000 టన్నులకు గాను 355028 టన్నులతో 104శాతంగా నిలిచింది. కంటిన్యూస్ మైనర్-2 ద్వారా 300000 టన్నులకు గాను 222882 టన్నులతో 74శాతం ఉత్పత్తి సాధించిం దన్నారు. అండర్ గ్రౌండ్ గనులకు 820000 టన్నులకు గాను 702711 టన్నులతో 86శాతం ఉత్పత్తి సాధించాయని జీఎం పేర్కొన్నారు. మొత్తంగా అండర్‌గ్రౌండ్ గనులకు 1340000 టన్నులకు గాను 971355 టన్నులతో 72శాతంగా ఉత్పత్తి తీశామని జీఎం పేర్కొన్నారు. జీడీకే.ఓసీపీ-5లో 3600000 టన్నులకు గాను 3993159 టన్నులతో 111శాతంగా ఉత్పత్తి నమోదైందన్నారు.ఆర్‌జీ-1 ఏరియాలో అండర్‌గ్రౌండ్ గనులు, ఓసీపీ-5ల్లో 4940000 టన్నులకు గాను 4964514 టన్నులతో 100.5శాతంగా నిలిచిందని జీఎం లలిత్ తెలిపారు.

**535 నూతన క్వార్టర్లకు అనుమతి:**

సింగరేణీ ఆర్‌జీ-1 ఏరియాకు 535 నూతన క్వార్టర్లు మంజూరయ్యాయని జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు.క్వార్టర్లు నిర్మించడానికి స్థలం సేకరణ జరుగలేదన్నారు. అతిత్వరలోనే స్థల సేకరణ జరుతుందన్నారు.జీడీకే.2వ గనికి ఆరు ఎస్‌డీఎల్ యంత్రాలు వస్తున్నాయన్నారు.జీడీకే.11వ గనిలో 3వ కంటిన్యూస్ మైనర్‌ను ప్రవేశపెట్టబో తున్నామని, 3వ కంటిన్యూస్ మైనర్ పెడితే అదో రికార్డు అవుతుందన్నారు.అదే విధంగా ఓసీపీ-5కు రెండు షవెల్స్ యంత్రాలు, ఎల్‌హెచ్‌డీ యంత్రం సమకూరుస్తున్నా మన్నారు.అదే విధంగా మేడిపల్లి ఓసీపీ నుంచి గంగానగర్ వాటర్ ట్యాంక్ వరకు పైపులైన్ వేస్తున్నామన్నారు.మంచినీటిని కార్మిక కుటుంబాలకు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.రూ.3 కోట్లతో సమ్మక్క-సారలమ్మ జాతరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే చేశారన్నారు.రూ.కోటితో రోడ్ల మధ్య పూల మొక్కలు పెడుతామన్నారు.సింగరేణి ఏరియాలో రోడ్డు వేయడానికి కొద్దిగా సమయం పడుతున్నా..అతిత్వరలో ప్రారంభిస్తామన్నారు.విలేకరుల సమావేశంలో యస్.ఓ.టు జిఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్‌రావు, డిజియం పర్సనల్ డి.కిరణ్‌బాబు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఎస్.డి. వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు,ధనలక్ష్మిబాయి, రాజన్న, వీరారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# ధర్మరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు హనుమంతుడై కదలాలి

## -సనాతన హిందూధర్మమే సర్వజగద్రక్ష..

## ..శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి..

## -వైభవంగా బజరంగదళ్ వీరహనుమాన్ విజయయాత్ర..

పెద్దపల్లి ఏప్రిల్ 02(జనం సాక్షి)

కౌరవులు వందమంది ఉన్నప్పటికీ వారి అహంకారం వల్ల కేవలం అయిదుగురు ఉన్నపాండవుల చేతిలో ఓడిపోయారని, హిందూధర్మ ద్రోహులకు సైతం అదే గతి పడుతుందని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో బజరంగదళ్ మంగళవారం చేపట్టిన వీరహనుమాన్ విజయయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ, ధర్మరక్షణ కొరకు ప్రతీ ఒక్కడు హనుమంతుడివలే కదలాలని పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మమే ప్రపంచానికి సర్వజగద్రక్షగా అభివర్ణించిన ఆయన, విశ్వవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మం వేగంగా విస్తరిస్తోందని, బలమైన ప్రాచీన మూలాలే ఇందుకు కారణమని పేర్కొన్నారు.

కాశాయమయమైన పట్టణం..

బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయయాత్ర విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కాశాయ కార్యకర్తలతో పట్టణం కాశాయవర్ణంగా మారింది. శోభాయాత్ర సందర్భంగా హనుమంతుడి ఉత్సవమూర్తి ప్రత్యేకంగా నిలిచింది. కార్యకర్తలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ శోభాయాత్రలో జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్, కార్యదర్శి నాగులమల్యాల సత్యం, రాష్ట్ర నాయకులు అయోధ్య రవి, నగర కార్యదర్శి కొట్టె మహేందర్, బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్, వేల్పుల రమేష్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్, పెరిక శ్రీను, పొలం మహేష్, రైతు రాకేష్, గాండ్ల అభిరామ్, గుమ్మడి వంశీ, అఖిల్, గుమ్మడి సిద్దు, సాయి, బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పల్లె సదానందం, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగా చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, వెళ్ళంపల్లి శ్రీనివాస రావు, పర్శ సమ్మయ్య, మౌటం నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు..

# ఎడపల్లి మండలంలో ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ

**ఎడపల్లి, ఏప్రిల్ 1 ( జనంసాక్షి ) :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ మంగళవారం ఎడపల్లి మండలంలోని అన్ని రేషన్ దుకాణాలలో కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు మొదట పాలాభిషేకం నిర్వహించి అనంతరం లబ్ధిదారులకు సన్న బియ్యంను పంపిణీ చేశారు. తానాకలాన్ గ్రామంలో మాజీ సర్పంచ్ పొల్ల భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ చేశారు. జాన్కంపేట్ గ్రామంలో గ్రామ అధ్యక్షులు చేపురి కిషోర్, గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ ఆకారం. సాయిలు, ఎస్సీ సెల్ అధ్యక్షులు యంబ మోహన్, రాధ కిషన్ గౌడ్, పెద్దలు జాహీరుద్దీన్, జక్కం బాల లింగం, మిద్దె చిన్నయ్య, మైనారిటీ అధ్యక్షులు తాహెర్, యూత్ అధ్యక్షులు లక్ష్మణ్, మండల ఉప అధ్యక్షుడు గౌసుద్దీన్, జింక లింగం, అసాది సుదర్శన్, యంబ గంగాధర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





ఎడపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి,కాంగ్రెస్ నాయకులు చిత్రపటాలకు పాలాభిషేకం

# రామగుండం అన్ని డివిజన్‌ల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి):**
రామగుండం అన్ని డివిజన్‌లు, ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఎల్లప్పుడూ వారి శ్రేయస్సు కోసమే పాటుపడతామని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ అన్నారు. మంగళవారం కాలనీలోని 17, 18వ డివిజన్‌లోని మహిళలను కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, మహిళల కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువులపై, అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా, బాలికల విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు పలు సూచనలు చేశారు. చదువు అభివృద్ధికి ఉన్న ప్రభుత్వ పథకాల గురించి వివరంగా తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యకు ప్రోత్సహించాలని సూచిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డివిజన్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యల గురించి స్థానికులతో చర్చించారు. ప్రజల అభ్యర్థనల మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తాడని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఆయన చేస్తున్న కృషిని మహిళలకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మారెల్లి రాజిరెడ్డి, రాజేష్, జక్కుల దామోదర్, దేవనపల్లి చక్రపాణి, మార్క రాజు, బండారి సునీత, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.







# ఆర్జీ -2 లో 99 శాతం బొగ్గు ఉత్పత్తి

## వివరాలు వెల్లడించిన జిఎం బి.వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య వెల్లడించారు. మంగళవారం కాన్ఫరేన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. 2024-25 ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 98,70,000 టన్నులకు గాను 97,77,937 టన్నులు సాధించి 99శాతంతో ఓబీ వెలికితీతలో 6,03,48,000 క్యుబిక్ మీటర్లగాను 4కోట్ల55 లక్షల70వేల క్యూభిక్ మీటర్లతో 76శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ఓసిపి-3 సిహెచ్ పి నుండి 86,73,922 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరములో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందుకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే ఏరియాలో ఉద్యోగుల, పరిసర గ్రామాలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజీఎం ( ఫైనాన్స్) వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత వల్ల సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలి

,|Ÿ¼sçw¼-b‹Œ‹ÂŒ'&T_. nŒù

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) : ఎండల తీవ్రత వల్ల సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలని ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. అశోక్ కోరారు. మంగళవారం ఆర్జీ-2 డివిజన్ జిఎం ఆఫీసులో డీజీఎం (ప)అనిల్ కుమార్ వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పెరుగుతున్న ఎండల మూలంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అలాగే రోజు, రోజుకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురవుతూ అనారోగ్యాలకు పాలవుతున్నారని, ప్రతి సంవత్సరం మాదిరిగానే వేసవి కాలంలో సింగరేణి ఐఎఫ్టీయూ విజ్ఞప్తి మేరకు అన్ని కాంట్రాక్ట్ సెక్షన్‌లో సివిక్ తోటమాలి నర్సరీ సెక్షన్లలో తమరు మార్చడం జరిగిందని ఈ విషయం సానుకూల పరిశీలన చేసి ఈ సంవత్సరం ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనివేళలు మార్చాలన్నారు. అదే విధంగా డిపార్ట్మెంట్లలో, గనులలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల అందర్నీ ఓబి వర్కర్లకు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు, వాహన డ్రైవర్లకు, అన్ని సెక్షన్లకు సివిక్, హౌస్ కీపింగ్ తోటమాలి, నర్సరీ, వర్క్ షాప్, స్టోర్స్ , సివిల్ తదితర సెక్షన్లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆర్జీ-2 అధికారులను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డి. బుచ్చమ్మ, ఏం. రామ, ఆర్ లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయంలో లక్ష్మిపూజా

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**
నూతన ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగంలో ఏకౌంట్స్ సెక్షన్‌లో మంగళవారం లక్ష్మిదేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం బి.వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు జగనాథాచార్యులు శాస్త్రోత్తంగా లక్ష్మిదేవి పూజా నిర్వహించారు. ఆర్జీ -2 ఏరియా ఈ ఆర్థిక సంవత్సరంలో మెరుగైన ఉత్పత్తి లక్ష్యాలు సాధించి సంస్థకు మంచి లాభాలు ఆర్జించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఎస్ఓటుజీఎం ఏం. రాముడు, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజిఎం వెంకటరామచంద్ర, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, నాయకులు అన్నారావు, జీఎం ఆఫీస్ ఫైనాన్స్ విభాగం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణ చేయాలి

## -భీమా కోరే గావ్ సేనా అధ్యక్షుడు ఇరికి మహేష్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**
భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణ చేయాలని భీమా కోరేగావ్ సేనా అధ్యక్షుడు ఇరికి మహేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ... 1 ఏపిల్ 1935న రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు అయి సరిగా నేటి 90 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా "రూపాయి సమస్య -దాని మూలం-దాని పరిష్కారం " అనే గ్రంథం ద్వారా హిల్లన్ యంగ్ కమీషన్ రాయల్ కమీషన్ సిఫార్సులను ఆధారంగా ఆనాడు రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేయబడిందన్నారు. రిజర్వ్ బ్యాంక్ రూప శిల్పి రిజర్వ్ బ్యాంకు పుట్టుకకు కారణం అయిన అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రణ చేసి ఆయన ఈ దేశం ప్రజల కోసం చేసిన కృషిని నేటి యువతరంకి తెలుపాల్సిన అవసరం ఎంతైనా వుందని కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడిపల్లి సాగర్, సాకినల అరుణ్, వెంకటస్వామి, శేఖర్ అన్న, కిశోర్ కుమార్, చాట్ల విఫేష్, రాజ్ కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఓసీపీ-3 ప్రాజెక్టు ఉద్యోగులకు మంగళవారం మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఏరియా జీఎం వెంకటయ్య ఆదేశాల మేరకు వేసవికాలం దృష్ట్యా ఓసిపి3 ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని మేనేజర్ గని మేనేజర్ భరత్ కుమాం తెలిపారు. ఎండలు పెరుగుతున్నందున ఉద్యోగులు కాటన్ వస్త్రాలు ధరించాలని, మంచి నీరు ఎక్కువగా త్రాగాలని, విధులకు వచ్చేటప్పుడు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ సెక్రటరీ మహేందర్ డివైపిఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



**ఓసీపీ-1లో మజ్జిగ ప్యాకేట్ల పంపిణీ..**
ఓసీపీ-1 ప్రాజెక్టులో మంగళవారం ప్రాజెక్టు అధికారి జీ. రాజశేఖర్ ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కోటయ్య, కోట రమేష్, రఘువరణ్, నాయకులు గడ్డం తిరుపతియాదవ్, డీటీ రావు, డీటీరావు, ఎం. ప్రభాకర్ రెడ్డి, హరికిషన్, బుగ్గాజీ, నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పంపిణీ

**శంకరపట్నం ఏప్రిల్1 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారమ్ అమలు చెసారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండలం తాడికల్ రేషన్ షాపులో తహసిల్దార్ బత్తుల భాస్కర్ ఈ పంపిని కార్యక్రమాన్నీ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా పేద ప్రజలందరికీ కడుపునిండా పౌష్టికాహారం ఇంటింటా ఆరోగ్యం ప్రతి ఇంట ఆనందం నెలకోలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజాలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**



**చిగురుమామిడి, ఏప్రిల్ 01(జనం సాక్షి)** రాష్ట్రంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ ముద్దసాని రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు బియ్యం అక్రమ రవాణా అరికట్టడానికి, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ కనుకయ్య, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..

# సన్న బియ్యం పథకం ప్రారంభం

పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 01 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి, వడ్లం గ్రామాలలో మంగళవారం సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రారంభించారు. తదనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న కొడప్గల్ సొసైటీ వైస్ చైర్మన్ గంగాగౌడ్, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, శ్యామప్ప, హైమద్, మోహన్, బస్వరాజు దేశాయ్, నాయకులు చాంద్ పాషా, రాంచందర్, హన్మండ్లు, చౌటకూరి శంకర్, చందర్, రవి, అశోక్, పాండు నాయక్, సాయిలు, రాములు, పర్వయ్య, తదితరులు ఉన్నారు.

# హామీల అమలులో..కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**టిడిపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం**

**ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, ఎప్రిల్ 01(జనంసాక్షి) :** గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికలలో ఆచరణకు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం వలన గత ఎన్నికలలో ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పి గద్దె దింపడం జరిగిందని , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు పరచకుండా ప్రజలను మభ్యపెడుతుందని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. 6 గ్యారంటీల విషయంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని యువతను, నిరుద్యోగులను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ, కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని ఉగాదికి రైతు భరోసా /రైతు బంధు/ ఇస్తానని రేవంత్ రెడ్డి మరోసారి మాట తప్పాడని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున కోరుచున్నానన్నారు. ఇచ్చిన హామీల అమలులో పొంతన లేకుండా కాంగ్రెస్ నాయకులు తోచిన విధంగా మాట్లాడుతూ ప్రజలను, రైతులను కన్ఫ్యూషన్ లోకి నెట్టుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ ఆర్ ఎస్ ను పూర్తిగా రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు 25% రాయితీ ఇస్తామంటున్నారు ఇది ఎంతవరకు సబబు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించా లన్నారు. హెచ్ సి యు భూములు విక్రయించ డానికి నిరసిస్తున్న విద్యార్థుల పైన ప్రభుత్వం విచక్షణా రహితంగా లాఠీ చార్జ్ చేయడాన్నీ, విద్యార్థుల అక్రమ అరెస్టులను తెలుగుదేశం పార్టీ ఖండిస్తూ, విద్యార్థుల పోరాటానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. హెచ్ సి యు భూములు విక్రయించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని ఆడహాకమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న

## తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డంఇందు ప్రియ తన కుటుంబ సభ్యులతో పాటు మంగళవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి దేవున్ని ప్రార్థించారు., అదేవిధంగా కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాటు రైతులకు పాడిపంటలు బాగా పండాలని పూజలు చేసినట్టు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో కేంద్ర విశ్వవిద్యాలయం కు చెందిన 400 ఎకరాలు భూములను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమ్మకాన్ని విరమించుకోవాలని, నిరసన వ్యక్తం చేసినందుకు సోమవారం రాత్రి ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం అరుణ్ లను అర్ధరాత్రి అక్రమంగా రాత్రిపూట మూడు గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

## ప్రజలకు చట్టాలపై అవగాహన :ఎస్ ఐ ఆంజనేయులు



**గాంధారి, ఏప్రిల్ 01 (జనంసాక్షి)** మండల గ్రామ ప్రజలకు ఉద్దేశించి గాంధారి ఎస్సై ఆంజనేయులు, చట్టాలపట్ల గుర్తు తెలియనీ వ్యక్తులు వస్తె ఎలా ఉండాలి ఏం చేయాలి, యువత భవితకు ఏం చేయాలో దిశ నిర్దేశం చేస్తూ గ్రామంలో అనవసర కక్ష్యలు పెంచుకోవద్దని అందరి ఐక్యత గా ఉండాలని, గంజాయిలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడద్దనీ, అసాంఘిక కార్యకలాపలపై ఉక్కు పాదం మోపుతమని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మంచిగా ఉండేవారికి చేయూత నిస్తామని చెప్పారు.

## బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో చలో హెచ్ సి యు భగ్నం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ భూములని అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ భారీగా బీజేవైఎం నాయకులు కార్యకర్తలతో చలో హెచ్ సి యు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా బీజేవైఎం నాయకులు చేస్తున్న పోరాటానికి మంగళవారం ప్రభుత్వం ముందస్తుగా బీజేవైఎం నాయకులను హౌస్ అరెస్టులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నవీన్ పటేల్ మాట్లాడుతూ యూనివర్సిటీ భూములను కాపాడుకోవడం కోసం భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలైన చేయడనికి సిద్ధమేనని. మీ రాష్ట్ర ప్రభుత్వ ఉడుత ఊపులకు భయపడే కార్యకర్తలు లేరని, రేవంత్ రెడ్డి మీకు మీ ప్రభుత్వనికి ఖబర్దార్ అని హెచ్చరించారు.

# బండ రామేశ్వర పల్లిలో రక్తదాన శిబిరం విజయవంతం

**27 యూనిట్ల రక్త సేకరణ**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనంసాక్షి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం బండ రామేశ్వర్ పల్లి గ్రామంలో కామారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త విలువల కొరత కారణంగా మాజీ సర్పంచ్ భాశెట్టి మీనా నాగరాజు సహకారంతో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ వేసవి కాలం రావడంతో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు లేకపోవడంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు,ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాన సమూహ ఉపాధ్యక్షులు వెంకటరమణ, టెక్నీషియన్లు అమర్ ప్రమోద్,నాయక్,పోషెట్టి,ఫయాజ్ గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# ఇల్లందకుంట మండలలోని పలు గ్రామాలకు అధ్యక్షుల నియామకం

- ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్

**జమ్మికుంట, ఇల్లందకుంట,మార్చి (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా డీసీసీ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో వంతడుపుల గ్రామానికి చెందిన- మ్యాడదా తిరుపతి రెడ్డి, రాచపల్లి- మూడెత్తుల మల్లేష్, టేకుర్తి - తోడేటి కిషన్, చిన్నకోమటి పల్లి - మూడెడ్ల రమేష్, సిరిసేడు - భోగం సాయి కుమార్, పాతర్లపెల్లి - బైరెడ్డి కొండాల్ రెడ్డి, మల్యాల - గురుకుంట్ల స్వామి, లక్ష్మాజిపల్లి - బండి మల్లయ్య, కనగర్తి - మిట్ట మోహన్ రావు, శ్రీరాములపల్లి - మేకల సురేష్, ఇల్లందకుంట - మీస రాజయ్యలు ఉన్నారు.ఈ సందర్భంగా పెద్ద కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అభివృద్ధి పథకాలను పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించి ప్రజలకు పార్టీ పక్షాన మరింత చేరువ అయ్యేందుకు గ్రామ కమిటీలను నియమించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమం ప్రజలకు అందిస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని గత కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్రం మీద మోపిన అధిక అప్పుల భారాన్ని చాకచక్యంగా ఛేదిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తూ ఏకకాలంలో రైతులకు 20వేల కోట్లకు పైగా రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సకాలంలో రైతు భరోసా, సన్న వడ్ల బోనస్ లాంటి పథకాలను అమలు చేసి రైతాంగానికి అండగా నిలిచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి అని కొనియాడారు. గతంలో ఒక్క నోటిఫికేషన్ కూడా సరిగా ఇవ్వలేని అసమర్ధ కెసిఆర్ ప్రభుత్వ విధానాల నుంచి విముక్తి చేసి సంవత్సర కాలంలోనే 55 వేల, ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ మహిళకు ఆర్థికంగా ఉపశమనం కల్పించిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. 500 లకే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,



విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు భారీ స్థాయిలో పెంపు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లాంటి అనేక గొప్ప పథకాలను అమలు చేస్తుందని ఈ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని శపదం చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది శివ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మారపల్లి ప్రశాంత్,ఎక్కటి సంజీవ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గైకోటి రాజు, గూడెపు ఓదేలు, మానసాని రవి, కోడం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

- బిజెపి సీనియర్ నేత సామాజిక కార్యకర్త మిట్టపల్లి ప్రవీణ్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి సీనియర్ నేత సామాజిక కార్యకర్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుల్తానాబాద్‌లో ప్రతి సోమవారం నిర్వహించే సంతకు గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో మంది మహిళలు తమ నిత్య అవసరాలను కొనుగోలు చేయడానికి వస్తూ ఉంటారని, ఎండ వేడిమి తట్టుకోలేక మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతోనే యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ సూచన మేరకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ప్రతి సోమవారం ఇట్టి చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మిట్టపల్లి ప్రవీణ్ కోరారు. యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, నిత్యం ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు ప్రజలకు అండగా ఉంటున్న సామాజిక కార్యకర్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రానున్న రోజులలో సామాజిక కార్యకర్త మిట్టపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. చలివేంద్రాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్‌ను పలువురు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు శ్రీనివాస్ సతీష్ రామకృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ



**మారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వ చౌకధరల దుకాణాం వద్ద పంపిణీ చేసిన కామారెడ్డి మాజీ మున్సి పల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనె శ్రీని వాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అశోక్ రెడ్డి. నియోజకవర్గ యూత్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కారం గుల శకుంతల రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కన్నయ్య, బుజ్జి ,కాకర్ల శేఖర్, కిరణ్, సత్యం, పిప్పిరి చందు ,నర్సింగ్, బట్టు లక్ష్మి, శోభ పాల్గొన్నారు.

# పగడాల ప్రవీణ్ మృతిపై న్యాయమైన నిస్పాక్షిక దర్యాప్తు జరపాలని ఏపీ ముఖ్యమంత్రికి లేఖ

- ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మరణం పై న్యాయమైన నిస్పాక్షిక దర్యాప్తు జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్సీసెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యా తరి శ్యాంసుందర్ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి (హోమ్) వర్యులకు లేఖద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యాతరీ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల రహస్య మరణం వెనుక ఉన్న నిజాన్ని వెలికి తీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల పలువురు మేధావులు, ప్రవీణ్ అభిమానులు, స్వచ్ఛంద సేవ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, యావత్ క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల దర్యాప్తును వేగవంతం చేసి, నివృత్తులను ప్రజలకు తెలపాలని శ్యాంసుందర్ డిమాండ్ చేశారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తాడ్వాయి (జనంసాక్షి) :** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి గసూచనల మేరకు తాడ్వాయి మండలం కాలోజివాడి గ్రామంలో ఇటుకల నారాయణ గారికి సీఎంఆర్ఎఫ్ చెక్కు 33,000 రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ , జెగ్గ నర్సయ్య, డైరెక్టర్ హనుమండ్లు, వెంకట్ రెడ్డి, రవి, పర్శరవి, ప్రశాంత్, రాజయ్య, స్వామి , లింగం తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకగా సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**తాడ్వాయి (జనంసాక్షి) :** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే లిమదన్ మోహన్ రావులి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు జూకంటి వెంకట్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం రోజున తాడ్వాయి మండలం సంగోజివాడి గ్రామంలో లిసన్నం బియ్యంలి పంపిణీ కార్యక్రమం చేపట్టరు.. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షులు గైని శివాజీ మాట్లాడుతూ సన్నం బియ్యం పంపిణీ వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉగాది పండగ, రంజాన్ పండుగ కానుకగా ఈ యొక్క సన్నం బియ్యం పంపిణీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గడ్డం లింగం, భాస్కర్ రావు ,షాబుద్దీన్, రాజయ్య ,కమలాకర్ రావు, రాజు, సుదర్శన్, సలాం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

- చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- సీఐ సుబ్బారెడ్డి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి):** ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ వలస నీలయ్య తల్లి దండ్రులు వలస కాంతమ్మ-వీరేశంల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ఎండా కాలం మంచినీరు చాలా ముఖ్యమైనదని, నీరు ఎక్కువగా సేవించని వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని, బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు లయన్స్ క్లబ్ వారిని అభినందిస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిఐ సుబ్బారెడ్డి సూచించారు. వల్స నీలయ్య మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్, మే నెలలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది కాబట్టి ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో తెలంగాణ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో- ఆర్డినేటర్ వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్ కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు పెరుమండ్ల హర్ష చక్రవర్తి, దావల్ల నరేందర్, ఆడెపు సదానందం,ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి

◆ ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని వ్యతిరేకిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్ కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని, విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్ల సాధ్యమవుతుందని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని, అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేసినారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో నూతన సిసి రోడ్డు ప్రారంభం



**వీణవంక, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా సిసి రోడ్డును ప్రారంభించిన బిజెపి మండల సీనియర్ నాయకులు ఉడుత కుమార్ యాదవ్ అనంతరం వారు మాట్లాడుతూ..పోతిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు ఎలాంటి సమస్య ఉండకూడదనే లక్ష్యంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పోతిరెడ్డిపల్లి పరిధిలోని గొల్లపల్లి కు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడం వలన గ్రామ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించి ఎంపీ నిధులతో సిసి రోడ్డును సాంక్షన్ చేశారని ఉడుత కుమార్ తెలిపారు. ఆయన కృషి ఫలితమే పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లికు వెళ్లే సిసి రోడ్డును మంగళవారం రోజున ప్రారంభించడం జరిగిందని ఉడుత కుమార్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధారపు రామచందర్,పోతిరెడ్డిపల్లి బిజెపి నాయకులు తిప్పని సమ్మయ్య, దండ హరీష్ రెడ్డి,మొండయ్య,ఉడుత సదయ్య, చేపూరి మొగిలి,బూత్ అధ్యక్షులు జాన అరవింద్,దసారపు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం

◆ హాజరైన జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం పురోహితులు ప్రవీణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేశారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా జువ్వాడి కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే డాక్టర్ రేగొండ రాజేష్, ఏడి మనోహర్, గోపిడి శ్రీనివాస్, పుంద్రా శ్రీను, బాపు రెడ్డి పాల్గొన్నారు . వారిని ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య విడిసి సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామ భక్తులు వీడీసీ సభ్యులు సతీష్ రెడ్డి, విజయ్ , అంజయ్య, సాయి రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, భూమారెడ్డి,రాజమల్లయ్య, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, దేవయ్య, బుచ్చిరెడ్డి ,కొమురయ్య, రాజ, తాజా మాజీ సర్పంచ్ ధనరేకుల మల్లు సంతోష్ యాదవ్, ఇర్ని జైపాల్ రెడ్డి, రుపతి,సాగర్,మోహన్, గంగాధర్, వివిధ గ్రామాల భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# అధికారులు కార్మికులను అభినందించిన జీఎం



**గోదావరిఖని, (జనంసాక్షి) :** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే.11వ గనిని జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ మంగళవారం సందర్శించారు.జీడీకే.11వ గని మార్చి నెల నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు 113 శాతం, డిస్పాచ్ 128శాతం సాధించారు.సింగరేణిలోనే అన్ని గనులలో అధిక స్పెషల్ ఇన్సెంటివ్ పొందిన గనిగా నిలిచింది.సింగరేణిలోనే అన్ని గనులలో అధిక స్పెషల్ ఇన్సెంటివ్ పొందిన గనిగా నిలవడం, ఈ ఉత్పత్తి సాధనలో పాలుపంచుకున్న అధికారులు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్‌లు, ఉద్యోగులను కార్మిక నాయకులను అభినందించారు. ఈ విధంగా ఫిబ్రవరి, మార్చి నెలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించటం ద్వార స్పెషల్ ఇన్సెంటివ్‌ను పొందడమేకాకుండ గని వారి వార్షిక లక్ష్యం సీఎం-1-3.40ఎల్‌టీ గాను 3.55ఎల్‌టీ అనగా 104 శాతం, సీఎం2-3ఎల్‌టీ గాను 2.23 ఎల్‌టీ అనగా 74శాతం, ఎల్‌హె చ్‌డీ-1.80ఎల్‌టీకి గాను 1.23 ఎల్‌టీ అనగా 60శాతం గని మొత్తం 8.20 ఎల్‌టీ గాను 7.02 ఎల్‌టీ అనగా 86శాతం ఉత్పత్తి సాధించడం గర్వకారణంగా ఉందని జీఎం లలిత్‌కుమార్ అభినందించారు.ఉద్యోగులకు మిఠాయిలు తినిపించారు.ఈ కార్యక్రమంలో జీడీకే. 11వ గని ఏజెంట్ సి.శ్రీనివాస్, మేనేజర్ బి.మల్లేశం,గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, ఎఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ అరెల్లి పోశం, సేఫ్టీ ఆఫీసర్ ఎం.మల్లేష్, పిట్ ఇంజనీర్ డి.రాకేష్, గని పిట్ సెక్రెటరీ నాయిని శంకర్, సెక్షన్ ఇంచార్జ్‌లు, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణ ఉత్సవం



**గంభీరావుపేట ఏప్రిల్ 1 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రం విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఉమామహేశ్వర కళ్యాణం ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలు నుండి వైభవోపేతంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ, సాయంకాలం ఏడు గంటలకు ఉమామహేశ్వరులు గ్రామ పురవీధుల గుండా గరుడ వాహనంపై ఊరేగింపుగా విచ్చేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**గంభీరావుపేట,ఏప్రిల్1,(జనంసాక్షి):**ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో జాబ్ మేళా ఏప్రిల్ 4 శుక్రవారం నాడు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మ్యాజిక్ బస్ వారి సహకారంతో ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించితున్నాయని కనీస శాలరీ 15,000 నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు డిగ్రీ పూర్తి అయిన అభ్యర్థులు మరియు ఈ సంవత్సరం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు అని తెలిపారు .ఈ ఇంటర్వ్యూకు హాజరయ్యే విద్యార్థులు మూడు సెట్స్ జిరాక్స్ తో పాటు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలలో హాజరు కాగలరు. ఏప్రిల్ 4 ఉదయం 9.30 నుండి 10.30 వరకు రిజిస్ట్రేషన్స్ ఉంటాయని. రిజిస్ట్రేషన్స్ తర్వాత ఇంటర్వ్యూస్ స్టార్ట్ అవుతుయని తెలిపారు. ఈ జాబ్ మేళాకు పెద్ద ఎత్తున హాజరై ఉద్యోగాలు పొందాలని కోరారు.మరిన్ని వివరాలకు ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ 9491598584,కృష్ణ ప్రసాద్ 9704118815 లను సంప్రదించవచ్చు.

## ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ



**ముస్తాబాద్, ఏప్రిల్ 01(జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం తుర్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో కర్రోళ్లలో నరసవ్వకు సీఎం రిలీఫ్ ఫండ్ పదిహేను వేల రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుంది మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత కరెంటు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు ప్రతి వ్యక్తి ఇట్టి కార్యక్రమంలో కాశోల్ల దుర్గ ప్రసాద్ , కర్రోల్ల నర్సయ్య లింగంపల్లి విజయ్, బాలకృష్ణ తేజ, జేల్లా దేవరాజు కర్రోళ్ళ మైసయ్య ,కర్రోల నరసయ్య, మహిళా నాయకురాలు లింగంపల్లి రాజవ్వ, పాల్గొన్నారు.

## ఓపెన్ బోర్న్‌తో ప్రమాదం కలెక్టర్ ఆదేశాలు బేకదర్



**ముస్తాబాద్ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డు ప్రక్కన సోమశేఖర చిన్న పిల్లల హాస్పిటల్ ముందు ఖాళీగా ఉన్న ఓపెన్ బోర్ కొన్ని రోజుల నుండి ఖాళీగా ఉంది. చిన్నపిల్లలు పడే ప్రమాదం పోచ్చీ ఉంది ఏదన్నా జరగరానిది జరిగితే దానికి బాధ్యులు ఎవరు ఇప్పటికే ప్రభుత్వం గ్రామాల్లో గాని మండలంలో గాని వ్యవసాయ పొలాల్లో గాని, ఓపెన్ బోర్వెల్స్ ఎక్కడ ఉన్నా ఖాళీ ఉంచకూడదని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేయడం జరిగింది, కలెక్టర్ ఆదేశాలు బేకదర్ చేస్తున్న ముస్తాబాద్ మండల స్థాయి అధికారులు.

## ఉపాధి కూలీ వేతనాలు పెంపు



**ముస్తాబాద్ ఏప్రిల్ 01 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలంలో ఉపాధి హామీ పథకం కూలీల వేతనాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ, రూ.300 నుంచి రూ.307కి పెంచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు రూ.7 పెరిగింది. నేటి నుంచి పెంచిన వేతనం అమల్లోకి రానుంది.మరోవైపు ప్రభుత్వం రాష్ట్రంలో పల్లె పండగలో భాగంగా ఉగాది రోజున రూ.557 కోట్లతో 1,202.66 కిలోమీటర్ల మేర 402 రహదారుల పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. గ్రామాలు, మండలాలను కలిపే రోడ్లను నిర్మించనున్నారు. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు కనీసం వందరోజుల పని కల్పిస్తూ వారి జీవనోపాధిని మేరుగు పరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది, దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక భద్రత ఉపాధి దొరుకుతుం డడంతో పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లి వారి సంఖ్య గణనీయంగా తగ్గే ఛాన్స్ ఉంది.

# దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడానికి

◆ రైతులకు సరసమైన ధరకు సకాలంలో అందిస్తున్నాం ◆ ఆర్ఎఫ్‌సీఎల్ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఉదయ్‌రాజహంస



**గోదావరిఖని, (జనంసాక్షి) :** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) అనేది దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడానికి..రైతులకు సరసమైన ధరకు తగినంత..సకాలంలో యూరియాను అందించడానికి 'మేక్ ఇన్ ఇండియా'చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అని ఆర్ఎఫ్‌సీఎల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఉదయ్‌రాజహంస అన్నారు.పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ తన వాణిజ్య ఉత్పత్తిని 22 మార్చి, 2021న ప్రారంభించిందని,12 నవంబర్,2022న భారత ప్రధానమంత్రి ద్వారా దేశానికి అంకితం చేశారని ఉదయ్‌రాజహంస తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-2025లో తెలంగాణ, పొరుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 11.95 లక్షల మెట్రిక్ టన్నుల వేపపూతతో కూడిన యూరియాను పంపిందన్నారు. ఇందులో తెలంగాణకు 468954.76 ఎంటీ, ఆంధ్రప్రదేశ్‌కు 178363.39 ఎంటీ, కర్ణాటకకు 191288.07 ఎంటీ, మహారాష్ట్రకు 82986.39 ఎంటీ, ఛత్తీస్‌గఢ్‌కు 60640.38 ఎంటీ, తమిళనాడుకు 101520.99 ఎంటీ, మధ్యప్రదేశ్‌కు 111167.19 ఎంటీ యూరియా సరఫరా చేసామన్నారు.ఎరువుల ఉత్పత్తిలో, తెలంగాణ, పొరుగు రాష్ట్రాలకు సమయానుకూలంగా తగినంత యూరియాను అందించడంలో ఆర్ఎఫ్‌సీఎల్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు.భవిష్యత్తులో కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఉదయ్‌రాజహంస అన్నారు, ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 2024-మార్చి 2025) సుమారుగా 510 కోట్ల ఆదాయాన్ని (పీఏటీ-ప్రాఫిట్ బిఫోర్ ట్యాక్స్) సంపాదించుకుందన్నారు.ఈ సందర్భంగా సంస్థ పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని,1194921.17 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ఎఫ్‌సీఎల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఉదయ్‌రాజహంస అభినందనలు తెలిపారు.అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

◆ కళాబృందం సారథి శ్రీధర్‌రెడ్డి



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 01,(జనంసాక్షి):** గంజాయి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కళాబృందం సారథి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్‌రెడ్డి కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించారు. దేశ భవితకు వెన్నెముకగా ఉండే యువత నేడు డ్రగ్స్ గంజాయి మదకద్రవ్యాల మత్తులో పడి వారి బంగారు భవిష్యత్తును చిత్తు చేసుకుంటున్నారన్నారు. సరదాలకు అలవాటు అయ్యి డ్రగ్స్ మత్తు ఇప్పుడు పట్నం నుండి పల్లెల వరకు చేరుకుందన్నారు. యువత గంజాయి డ్రగ్స్, మత్తు మహమ్మారి మాయలో చిక్కుకుని మధ్యంతరంగా వారి జీవితాలను నాశం చేసుకుంటున్నారన్నారు. కొంతమంది సులవుగా డబ్బు సంపాదించాలనే ఆశతో మాదకద్రవ్యాలు సప్లయి చేస్తు నేరస్తులుగా మారి జైలు జీవితాన్ని గడుపుతున్నారన్నారు. తెలిసి తెలియని వయస్సులో గంజాయి డ్రగ్స్ మత్తులో మునిగి యువత చెడు దారిన పడుతున్నారు. చక్కని చదువుతో మేధావులుగా ఎదిగి దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే యువత మేలుకోవాలన్నారు. వారి తల్లిదండ్రుల ఆశయాలను నిలపాలన్నారు. యువత మార్గ దర్శకముగా ఎదిగి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయి, మదాకద్రవ్యాల మత్తు రాజన్నసిరిసిల్ల జిల్లా నుండి తరిమి కొట్టే దిశగా యువత బాధ్యత తీసుకోవాలన్నారు. మంచి అవకాశాల కోసం చదువుల్లో రాణించాలని పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పిస్తూ ప్రజలు సుఖ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛధనం పచ్చదనం, పర్యవరణ పరిరక్షణ చేయాలని ప్లాస్టిక్ మహమ్మారిని సిరిసిల్ల జిల్లా నుండి తరిమి వేయాలని తెలియజేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ ఎడమల శ్రీధర్‌రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, వంతడుపుల గణేష్‌లు పాల్గొన్నారు.

## ధనలక్ష్మీ పూజలో సింగరేణి జీఎం లలిత్



**గోదావరిఖని, (జనంసాక్షి):** సింగరేణి సంస్థ ఆర్ జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాల యంలో 2025-26 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకోని ఫైనాన్స్..ఎకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్య ంలో ధనలక్ష్మిదేవి పూజను శాస్త్రోక్తంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్ హాజరయి ప్రత్యేక పూజా కార్యక్ర మాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ముగిసి, నూతన ఆర్థిక సంవత్సరం 2025-26 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలై మార్చితో ముగుస్తాయని, ప్రతి ఆర్థిక సంవత్సరం మొదటి రోజున ఈ విధంగా లక్ష్మి దేవి పూజ చేయడం అనావాయితిగా లక్ష్మిదేవి కృప కటాక్షాల కొరకు సింగరేణి సంస్థ ఉత్పత్తి..ఉత్పాదకతా పెంపొందించుకొని మంచి లాభాల బాటలో ముందుకెళ్ళాలని ఫైనాన్స్.. ఎకౌం ట్స్ విభాగపు అధికారులందరు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గోని లక్ష్మిదేవి ఆశీస్సులు తీసుకుం టే ఈ ఆర్థిక సంవత్సరం అంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ అర్జీ రీజియన్ కె.హెచ్.ఎన్.గుప్తా, క్వాలిటీ జియం అర్జీ రీజియన్ భైధ్య, యస్.ఓ.టు జిఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్‌రావు,డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డిజియం పర్సనల్ కిరణ్‌బాబు, అకౌంట్స్ అధికారులు క్రాంతికుమార్, శ్రీహర్ష, రజిని ఇతర అధికారులు సాయిప్రసాద్, రవీందర్‌రెడ్డి, ఇందురి సత్యనారయణ, బీమా, రాజన్న, హనుమంతరావు, శ్రావణ్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

◆ టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్



**బోధన్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** పేద ప్రజల ఆకలిని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సర్కారు మాదిరిగా దొడ్డు బియ్యం పంపిణీ చేయకుండా ప్రతీ ఒక్కరూ కడుపు నిండా అన్నం తినాలనే ఆలోచనతో నేటి నుండి రేషన్ దుకాణాలలో సన్న బియ్యంను పంపిణీ చేయడం తెలంగాణ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమని టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ స్పష్ట చేశారు. మంగళవారం బోధన్ మండలం లంగ్డాపూర్ గ్రామంలోని ప్రజలకు రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గంగాశంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో ప్రజలు వాటిని దళారులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని దాంతో ప్రజలకు మెరుగైన ఆహారం అందలేక పోయిందన్నారు. అయితే ప్రజలకు మెరుగైన ఆహారాన్ని అందించడంతోపాటు దళారులకు చెక్ పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాది నిధులు ఖర్చు అయినప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం నేటి నుండి సన్న బియ్యంను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ సర్కారు హయాంలో ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ధనార్జనే ధ్యేయంగా పరిపాలన కొనసాగించి రాష్ట్ర ప్రజల నెత్తి మీద కోట్లాది రూపాయల అప్పు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే దిశగా ఇప్పటికే సంక్షేమ పథకాలను ప్రారంభించడంతోపాటు రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయడంతో పాటు ఇప్పటికే కోట్లాది రూపాయలతో సంక్షేమ పథకాలను ప్రారంభించడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ కోరారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు, రేషన్ డీలర్ ఉన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సన్న బియ్యం పంపిణి హర్షనీయం

◆ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య

◆ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య



ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 01,(జనంసాక్షి): పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ఇస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మంగళవారం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని అన్నారు. ధనవంతులు తింటున్న బియ్యాన్ని పేద ప్రజలకు అందించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఒకవైపు లోటు బడ్జెట్ ఉన్నప్పటికి రాజీవ్ యువ వికాసం కింద ఎంతోమంది యువకులను ఆదుకునే విధంగా ఈ నెల 14వరకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందన్నారు. ఈ నెల మొదటి వారంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని పేద ప్రజలు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్, చెట్పల్లి బాలయ్య, సూడిది రాజేందర్, నాయకులు గంట బుచ్చగౌడ్, చెన్ని బాబు, బండారి బాల్‌రెడ్డి, పందిర్ల శ్రీనివాస్, దండు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పారుపల్లిలో రైతుల నిరసన



**ముత్తారం, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ముత్తారం మండలం పారుపల్లి గ్రామ శివారులో పెద్దచెరువు సంబంధించిన తూము నుండి అక్రమంగా సాగు నీటిని వదులుతున్నారని ముత్తారం, పారుపల్లి గ్రామల రైతులు మంగళవారం రోజున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న చెరువు తూము నుండి గుర్తుతేలియని వ్యక్తులు నీటిని విడుదల చేయడం గ్రామశివారు ఉన్న భూములలో అధిక నీరు చేరి నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని అన్నారు. అంతేకాకుండా సాగునీరు పొలం అవసరాలు ఉపయోగించుకునే రైతులు లేరని ఎవరో గుర్తుతేలియని వ్యక్తులు పంటలను నాశనం చేయడం కోసమే నీటినీ విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తుంచి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముత్తారం, పారుపల్లి గ్రామల రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి కలసి రండి

◆ సుజిత్ రావుని ఆహ్వానించిన ఆంజనేయ స్వాములు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1, (జనంసాక్షి) :** ఏప్రిల్ 6 ఆదివారం నాడు జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన



ఆంజనేయ స్వాములు పిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజాత రావుని, మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకటి సత్యం రెడ్డి, ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షు లు కొమ్ముల చిన్నరెడ్డిలకు సుజిత్ క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. హనుమాన్ దీక్ష పరులు నల్లపు శ్రీకాంత్, కల్లెడ వినోద్, అవుట్ల లక్ష్మి నర్సయ్యా, సేరా అక్షయ్, పుప్పాల రాజశేఖర్ పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయమని మాజీ ఎంపీపీ, వాలీబాల్ మాజి ఆటగాడు మల్యాల రామ్ చంద్ర గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. గత రెండు రోజులుగా కొనసాగిన ఇందులో సుమారు పది జట్లు పాల్గొన్నాయి. ఇందులో ఫైనల్‌లో పాలకుర్తి మండలంలోని బామ్లు నాయక్ తండ జట్టు గెలుపొందగా రన్నరప్ గా కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి జట్టు నిలిచింది. వీరికి బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. గెలిచిన జట్టుకు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి 5,000 రూపాయలను, అలాగే రన్నర్ ఆఫ్ జట్టుకు కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్ 3, 000 రూపాయలను అందజేశారు. సెమీ ఫైనల్ లో ఓడిపోయిన రెండు జట్లకు 2,000 రూపాయల చొప్పున అలాగే ఉత్తమ క్రీడాకారులకు 500 చొప్పున సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా కమాన్పూర్ మండల కేంద్రంలో చాలా రోజుల తర్వాత వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని, దీని నిర్వహించిన సుభాష్ యూత్ క్లబ్ సభ్యులను వారు కొనియాడారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రీడలు నిర్వహించి క్రీడాకారులను వెలిక్కి తీయాలని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు గెలిపిదేయంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్, నాయకులు గడప కృష్ణమూర్తి, పిన్రెడ్డి కిషన్ రెడ్డి, నల్లవెల్లి శంకర్, అనవేన లక్ష్మీరాజ%శీ%, మచ్చగిరి రాము, వెంగలి తిరుపతి, సుభాష్ యూత్ సభ్యులు అధ్యక్షుడు చీదురాల అజయ్, పంజా సాయిరాం గౌడ్, పల్లె అనుదీప్ గౌడ్, నరేష్, పెండ్యాల అమరేశ్వర్, ప్రవీణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో రేషన్ లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందం



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 1 (జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది నుంచి రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించారు.ప్రకటించిన విధంగానే నాగిరెడ్డిపేట్ మండలంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.మంగళవారం మండలంలోని తాండూరు అక్కంపల్లి గ్రామాలలో రేషన్ దుకాణాల్లో రేషన్ లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యంను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా 3.10 కోట్ల మందికి లబ్ధిచేకూరుస్తూ భారతదేశంలోనే మొట్టమొదటి ఉచిత రేషన్ సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు చెప్పారు.ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది రోజున రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి,తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఏబియ్యం అయితే తింటున్నారో,అదే సన్న బియ్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలైన రేషన్ లబ్ధిదారులందరికీ ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు.సోనియాగాంధీ జాతీయ ఆహార భద్రతా చట్టం తెచ్చినందుకు,ఆమెను పేదలకు అన్నం పెట్టిన తల్లిగా అని కాంగ్రెస్ నాయకులు ప్రశంసించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.గత పది సంవత్సరాలలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు రాలేదని ఇప్పుడు మూడు లక్షల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు వస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,నరసింహారెడ్డి,బండ బాబు,జీవరత్నం,సంజీవులు,మునిగేపల్లి సంగయ్య, మధు,నాగేష్, సుభాష్రెడ్డి,లింగం,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కొమలంచ గ్రామంలో కుస్తీ పోటీలు



**నిజాంసాగర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** మహ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ శివారులోని నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుస్తీ పోటీలను తిలగించేందుకు ఆయా గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకాగా ఈ పోటీలలో తలపడేందుకు చుట్టుపక్కల మండలాల నుండి సైతం మల్లయోధులు తరలివచ్చారు. చిన్న స్థాయి నుండి మొదలైన ఈ పోటీలలో చివరి కుస్తీ పోటీలో తరబడి ఎందుకు మల్లయదులు ఆసక్తి చూపించారు. చివరి కుస్తీ పోటీలో విజేతగా నిలిచిన మల్లయోద్దులని అభినందించడమే కాకుండా నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సిడిసి చైర్మన్ పట్లోళ్ల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సాదుల సత్యనారాయణ, నాగభూషణం గౌడ్, అబ్దుల్ కాలేక్,పోతా గౌడ్, సిద్దు రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కురుమ సంతోష్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలను విజయవంతం చేశారు.

# రైతు భరోసా వేస్తానని చెప్పి ఏప్రిల్ ఫూల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

◆ BRS పార్టీ యూత్ నాయకుడు కడారి నవీన్ రెడ్డి



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ఇందిరమ్మ గరీబ్ హటావో అంటే కాంగ్రెస్ ప్రభుత్వం గరిబ్ ఆజావో అన్నట్టుగా పాలన చేస్తుందని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని BRS పార్టీ కార్యాలయంలో మండల యూత్ నాయకుడు కడారి నవీన్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ BRS ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఆలోచనలతో వ్యవసాయం పండుగగా మారి రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తారన్న రైతు భరోసా ఇవ్వకుండా దగా చేస్తుందని, ఏప్రిల్ ఫస్ట్ కు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని రైతులందరినీ ఏప్రిల్ ఫూల్ సీఎం రేవంత్ రెడ్డి చేశారని అర్థం అయిందని పేర్కొన్నారు. రైతు భరోసా జిల్లా మొత్తానికి 12 కోట్లు మంజూరు చేస్తే BRS ప్రభుత్వంలో ఒక్క తంగళ్ళపల్లి మండలానికి 11 వేల 950 మంది రైతులకు, 12 కోట్ల 69 లక్షల మంజూరు చేసిన ఘనత కేసీఆర్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చే వరకు విడిచి పెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకపెల్లి తిరుపతి, బేంద్రం పవన్ రెడ్డి, తౌటి శివ, ఉమా శంకర్, సాయి, శివ, వినయ్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీ



**శంకరపట్నం ఏప్రిల్1 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓ గర్భిణికి సాధారణ ప్రసవం చేశారు. తాడికల్‌కి చెందిన చిన్న గంట అనూష పురిటినొప్పులతో బాధపడుతుండగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. ఎమ్.ఎల్.హెచ్.పి వైద్యురాలు మహేశ్వరి, హెల్త్ సూపర్ వైజర్ సరోజినీదేవి సాయంతో డెలివరీ చేయగా పండంటి బాబు పుట్టినట్లు డా. శ్రావణ్ తెలియజేశారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు పెర్కొన్నారు. ఇందులో ఏఎన్ఎం సరస్వతీ వినోద, స్టాఫ్ నర్స్ రజిత, ఆశా కార్యకర్తలు లావణ్య ఉన్నారు.

# పెగడాపల్లిలో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్



**బోధన్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2లో భాగంగా టోర్నమెంట్‌ను మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి డెలిగేట్ గంగాశంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ దొనకంటి రాజిరెడ్డి, విడిసి చైర్మన్ లక్ష్మారెడ్డి, గాంధారి రమేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, మేడి రవి, పోతరెడ్డి, సుదర్శన్, ఎండి షబ్బీర్, ఎస్.కె హైమద్, టోర్నమెంట్ నిర్వాహకులు మోహన్, రాజు, చారి, నరేష్, సన్నీత్ రెడ్డి, మనోజ్, కృష్ణ, నూర్, రవి, భరత్, ముజీబ్, విజయ్, అశోక్, లింగారెడ్డి, శేఖర్, సవేందర్ దేవ్, కిషన్, రాజు, యోగి, సతీష్ బీరుగొండ, రఫిక్, బన్ను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పంపిణీ సన్న బియ్యం పథకం

◆ శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**వీణవంక, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** వీణవంక మండల కేంద్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు అందరూ సమానత్వంగా ఉండాలని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని రాష్ట్రంలో ఒక మహత్తర కార్యక్రమం చేపట్టారు రాష్ట్రంలో ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలని ఆలోచన వారి ఆరోగ్యాల పట్ల తీసుకునే శ్రద్ధ ఒక గొప్ప ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు,వీణవంక మండల ప్రజలు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానాన్ని పేదల కోసం కన్న కలల్ని మనమందరం ముందుకు తీసుకెళ్లి ఇంకా మరెన్నో మంచి అభివృద్ధి పనులు చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి సునీల్,మండల సీనియర్ నాయకులు వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, అఖిల్, శ్రీనివాస్,దాసారపు రమేష్,వోరం భాస్కర్,ప్రశాంత్, దాసారపు సమ్మయ్య,లింగయ్య,హరిష్,రజని చంద్రకాంత్ తోపాటు వీణవంక రేషన్ డీలర్లు రామిడి శ్రీనివాస్,ఎండి ముక్రం ఖాన్ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.

# ఈ నెల 5న పుట్ట నారాయణ 47 వర్ధంతి

◆ అమరుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



**పెద్దపల్లి, మార్చి31(జనంసాక్షి)** :పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన దివంగత పుట్ట నారాయణ 47వ వర్ధంతి గోదావరిఖని మార్కండేయ కాలనీ గణేష్ నగర్ స్నేహ సాహితి సిద్దార్థ హైస్కూల్ దగ్గర స్వగృహంలో ఈనెల 5న నిర్వహించనున్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం వర్ధంతి కరపత్రాలను సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి మాట్లాడుతూ 1978 లో గోదావరిఖనిలో జరిగిన బందు సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 23 ఏళ్ళ సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ బలయ్యాడని అన్నారు. అప్పట్లో మృతుడు నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటామని ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. నాలుగు దశాబ్దాలుగా మృతుని కుటుంభం సింగరేణి యాజమాన్యంపై న్యాయ పోరాటం చేస్తోందని, నారాయణ కుటుంబంలోకి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 5న నిర్వహించే వర్ధంతి సభకు ప్రజా సంఘాల నాయకులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మన్, సత్యనారాయణ, పుట్ట రాజన్న, రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేన్లపై పాలకులకు చిత్తశుద్ధి లేదు

◆ ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు



**హుజురాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** కుల గణన ఆధారంగా రాష్ట్రం లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఆమోదించిన బిల్లుపై పాలకులకు చిత్తశుద్ధి లేదని, కేవలం రాజకీయ పబ్బం గడుపుకునే కంటి తుడుపు చర్యలు మాత్రమే నని ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామా రావు ఆరోపించారు. మంగళవారం హుజురాబాద్ లో మీడియా ప్రతినిధులతో పోలాడి రామారావు మాట్లాడుతూ.బీసీల రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రాష్ట్ర గవర్నర్ దగ్గర లా సెక్రటరీ, అడ్వకేట్ జనరల్ యితర న్యాయ నిపుణుల ద్వారా బలమైన డాక్యుమెంట్‌తో ప్రభుత్వ పాలకులు వాదనలు వినిపించి గవర్నర్ ద్వారా ఆమోదింప జేస్తే ఇక్కడ బీసీ రిజర్వేషన్ల బిల్లు చట్ట రూపం దాల్చుదుందని ఈ చట్టం ద్వారా ముందుగా ఇక్కడ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నోటిఫికేషన్ జారీ చేసి వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించవచ్చని రామారావు అభిప్రాయ పడ్డారు. అలా కాకుండా అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపుదామనే కాలయాపన తో కేంద్రంపై బూచీతో కుంటి సాకులు చూపడమేనని అన్నారు. గవర్నర్ ద్వారా ఆమోదింపజేసి ఇక్కడే చట్ట రూపం దాల్చిన రిజర్వేషన్లను వెంటనే ఇక్కడ స్థానిక సంస్థల్లో కేవలం గ్రామీణ ప్రాంతాలలో కాకుండా, పట్టణ ప్రాంత ఎన్నికల్లో కూడా వెంటనే అమలు చేసి ప్రభుత్వ పాలకులు నిజాయితీ గా చిత్త శుద్ధి నిరూపించుకోవాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో పాలన పడకేసిందని కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా సకాలంలో స్తానిక ఎన్నికలు నిర్వ హించనీ కారణంగా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గవర్నర్ దగ్గర వాదనలు వినిపించక పోతే ఆయన ద్వారా కేంద్రానికి ఇట్టి బిల్లు ఇప్పట్లో చేరడం అసాధ్యమని, ఆయన న్యాయ నిపుణులతో చర్చలు జరపకుండా బిల్లుపై నిర్ణయం తీసువాలంటే ఏళ్ల తరబడి కాలయాపన జరిగి కోల్డ్ స్టోరేజ్‌లో మూలన పడడం ఖాయమని నిపుణులు అభిప్రాయపుతున్నారని రామా రావు అన్నారు. ఇక్కడ గవర్నర్ ద్వారా ఆమోదించి చట్ట రూపం దాల్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే ఎదురయ్యే ఇబ్బందుల పైఅవసరమైతే బలమైన డాక్యుమెంట్ల ద్వారా కోర్టుల్లో ప్రభుత్వం వాదించ వచ్చని అప్పటికే సమస్య పరి ష్కారం కాకుంటే కేంద్ర ప్రభుత్వానికి పంపి బీసీ రిజర్వేషన్ల అమలుకు డిమాండ్ చేయాలని రామారావు సూచించారు. దేశవ్యాప్తంగా 2011 లో నిర్వహించిన కుల గణన లెక్కలు కేంద్రం బయట పెట్టీ అట్టి కులగనణ ఆధారంగా దేశవ్యాప్తంగా బీసీ లకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఆమోదించి చట్టం చేసి కేంద్ర ప్రభుత్వం నిజాయి తీని చాటాలని పోలాడి రామా రావు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై డిల్లీలో ఆందోళన చేస్తే సమంజసంగా ఉంటుందన్నారు.

# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి నిధులివ్వండి

◆ సింథటిక్ ట్రాక్ లను ఏర్పాటు చేసి ఓపెన్ గ్యాలరీలకు రక్షణ ఏర్పాట్లు కల్పించండి
◆ కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయకు బండి సంజయ్ విజప్తి



కరీంనగర్ బ్యూరో, ఎప్రిల్ 01(జనంసాక్షి) : ఖేలో ఇండియా పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర కార్మిక, ఉపాధి, క్రీడా వ్యవ హారాల శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కోరారు. మంగళవారం రోజు ఉదయం ఇదే అంశంపై ఢిల్లీకి విచ్చేసిన కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, శాతవాహన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ లతో కలిసి బండి సంజయ్ కేంద్ర మంత్రి మాండవీయను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ… తెలంగాణలోని అత్యంత పెద్ద నగరాలలో ఒకటైన కరీంనగర్ విద్య, క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. అందులో భాగంగా కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, వైద్య కళాశాలలతోపాటు ఇతర విద్యాసంస్థలున్నాయని ముఖ్యంగా క్రీడల్లో కరీంనగర్ ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. అర్జున అవార్డు గ్రహీత మడాసు శ్రీనివాసరావు కరీంనగర్‌కు చెందినవారే దీనిని దృష్టిలో ఉంచుకుని ఖేలో ఇండియా లేదా కేంద్ర ప్రభుత్వం అమలు చేసున్న ఇతర పథకాల ద్వారా కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సునీల్ రావుతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని క్రీడా సదుపాయాలను వివరించారు. 1986లో 22.20 ఎకరాల భూమి బహుళ ప్రయోజన ఈ క్రీడా స్టేడియం కోసం కేటాయించారు. 1998–2000 మధ్య ఎంపీ లాడ్స్, సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, ఇతర ప్రైవేట్ సంస్థల సహకారంతో లెవెలింగ్, గ్యాలరీలు, 8–లేన్ 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అయితే రోజురోజుకూ అథ్లెట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత మట్టి ట్రాక్ కారణంగా అనేక మంది గాయాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధిలో భాగంగా 8–లేన్ సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ వల్ల మట్టి ట్రాక్ స్థానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయండని, అట్లాగే అథ్లెట్లు రాత్రి వేళల్లో సాధన చేసేందుకు ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయాలని దీంతోపాటు పోటీలు జరుగుతున్నప్పుడు ప్రస్తుత ఓపెన్ గ్యాలరీ(10)ల్లో క్రీడాకారులు, ప్రేక్షకులకు రక్షణ లేకుండా ఇబ్బంది కలిగిస్తున్నందున గ్యాలరీలపై తగిన (కెనోపీ) ఏరాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా కరీంనగర్ అథ్లెట్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసి దేశానికి గౌరవం తీసుకురావడానికి అనేక అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టిన

◆ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**వీణవంక, ఏప్రిల్ 1(జనంసాక్షి) :**వీణవంక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పథకానికి వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో స్థానిక రేషన్ షాప్ వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతెన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి మంగళవారం రోజున శ్రీకారం చుట్టారు.చౌక ధరల దుకాణంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే దశల వారీగా రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. ఉగాది పండుగ కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు మేలు జరుగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 రూపాయలు ఖర్చు పెట్టి సన్న బియ్యం కొనుగోలు చేసిన రాష్ట్ర పేద ప్రజలకు సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.పేదలకు నాణ్యమైన బియాన్ని అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి,పింగిలి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి తిరుమలేష్,శీలం తిరుపతి రెడ్డి,రమేష్,గణేష్ రెడ్డి,రాజిరెడ్డి వెంకటేష్,సుధాకర్,మహేష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రూప్స్ లో ర్యాంకులు సాధించిన
# మంథనివాసి అరుణ్ కుమార్

◆ గ్రూప్1లో స్టేట్ లో 114, మల్టీ జోన్ 1లో 64వ ర్యాంక్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కాన్సాయిపేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ్ కుమార్ ర్యాంకుల పరంపరను కొనసాగిస్తున్నాడు. తాజాగా గ్రూప్ 1లో అరుణ్ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ, మల్టీ జోన్–1 స్థాయిలో 64వ ర్యాంకను సాధించాడు. 2018లో ట్రిపుల్ ఐటీ జబర్‌పూర్‌లో బీ టెక్(సీఈసీ) పూర్తి చేశాడు. అప్పటినుంచి హైదరాబాద్, ఢిల్లీలో ఉంటూ సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యాడు. మూడుసార్లు సివిల్స్ కు అటెంప్ట్ చేశాడు. 2022లో గ్రూప్ 1 నోటిఫికేషన్ రావడంతో అప్పటినుంచి ప్రిపేర్ అయ్యాడు. గ్రూప్ 2లో రాష్ట్రస్థాయిలో 35వ ర్యాంక్, గ్రూప్ 3 లో రాష్ట్రస్థాయిలో 81వ ర్యాంక్ సాధించాడు. అరుణ్ కుమార్ తండ్రి లక్ష్మీనారాయణ కమాన్పూర్ మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తుండగా, తల్లి మల్లేశ్వరి మంథని మండలం భట్టుపల్లిలో అంగన్ వాడీ టీచర్‌గా పని చేస్తున్నారు. అరుణ్ కుమార్ గ్రూప్స్‌లో సత్తా చాటడం పట్ల తల్లిదండ్రులు బంధువులు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీవాణి వార్షికోత్సవ వేడుకలు



**ముస్తాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీవారిని ప్రైవేట్ స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి డాక్టర్ చింతోజీ రాజారాం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి బుద్ధి వీనులను చేసేదే శ్రీవారి స్కూల్ యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో, మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి,ఎస్సై గణేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి, గజ్జెల రాజు, మామిళ్ళ ఆంజనేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ వల్ల పేదలకు లబ్ధి వొడితల ప్రణవ్

◆ రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుంది ◆ సన్న వడ్లకు బోనస్ తో గణనీయంగా పెరిగిన సన్నాల సాగు



**హుజురాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** దేశంలో ఏ ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండల పరిధిలోని కందుగుల గ్రామంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మీడియతో వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని,గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పిన నాయకులు ఆశ్చర్యపడేలా ఇతర దేశాలకు సైతం సన్న బియ్యాన్ని ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఏదిగిందని అన్నారు.సన్న బియ్యం పంపిణీ ద్వారా రాష్ట్ర ఖజానా మీద 2,300 కోట్ల అదనపు భారం పడుతున్న పేదల అభ్యున్నతి కోసం ఆలోచించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 17,200 రేషన్ షాపులల్లో ఇలాంటి కార్యక్రమాన్ని చేస్తున్నామని,రానున్న రోజుల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తామని,ప్రతిపక్ష నాయకులు చెప్పిన మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోడా బండిని ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి



**ముస్తాబాద్ ఏప్రిల్ 1 (జనంసాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎమ్మార్ గార్డెన్ మెయిన్ రోడ్డుకు సోడా బండిని ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగులకు వేసవిలో జీవనోపాధి నిరుపేద కుటుంబం సోడా బండిపై ఆధారపడుతుంది. చిరు వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉండి ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ డైరెక్టర్ జేల్ల వెంకటస్వామి, దేవయ్య, బైరి బాలరాజు, పాల్గొన్నారు.